


# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

4 పేజీలు

బుధవారం 22, జనవరి 2025





## జాతీయ రహదారుల విస్తరణకు వేగవంతంగా

# భూసేకరణ పూర్తి చేయండి :సిఎస్ విజయానంద్



తిరుపతిటౌన్,జనవరి21,మనం న్యూస్ :రాష్ట్రంలో వివిధ జాతీయ రహదారుల నిర్మాణం,విస్తరణ అంశాలపై బైపాస్ రహదారుల నిర్మాణానికి సంబంధించి అవసరమైన భూసేకరణను వేగవతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో పాటు సంబంధిత శాఖల అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించగా సిఎస్ సూచనల మేరకు అన్ని రకాలుగా చర్యలు చేపడతామని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ వివరించారు.

జాతీయ రహదారుల నిర్మాణం,విస్తరణ, బైపాస్ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ,అటవీ అనుమతుల మంజూరు తదితర పెండింగ్ అంశాలపై మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రెవెన్యూ, అటవీ, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల సంస్థ,మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్సుపోర్టు అండ్ హైవేస్ శాఖల అధికారులతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లు, జెసిలతో వీడియో సమావేశం నిర్వహించగా కలెక్టర్ జిల్లా సచివాలయం నుండి హాజరయ్యారు.

ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ జాతీయ రహదార్లు వంటి ప్రాధాన్య రహదార్ల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి సంబంధిత నిర్మాణ ఏజెన్సీలకు సకాలంలో అందించే విధంగా కలెక్టర్లు, జెసిలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనంతరం జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్ భూసేకరణ,అటవీ అనుమతుల మంజూరుపై జిల్లాల వారీగా కలెక్టర్లు, జెసిలతో సిఎస్ విజయానంద్ సమీక్షించారు. భూసేకరణకు సంబంధించిన నిబంధనల ప్రకారం రైతులకు నష్ట పరిహారాన్ని అందించి సకాలంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి ఆయా నిర్మాణ సంస్థలకు అందించాలని స్పష్టం చేశారు. ఈవిషయంలో వివిధ సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు వీలుగా రెవెన్యూ, అటవీ, ఆర్ అండ్ బి,జాతీయ రహదార్ల సంస్థ, మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్సుపోర్టు అండ్ హైవేస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ వివరిస్తూ సిఎస్ గారి సూచనల మేరకు జిల్లాలోని అన్ని జాతీయ రహదారుల భూసేకరణ, నిర్మాణ పనులను మరింత వేగవంతం చేస్తామని వివరించారు.

ఈసమావేశంలో సిసిఎల్ఏ జి.జయలక్ష్మి, ఆర్ అండ్ బి ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, అదనపు పిసిసిఎఫ్ రాహుల్ పాండే,ఎన్ హెచ్ ఎఐ రీజనల్ అధికారి ఆర్కె సింగ్, మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్సుపోర్టు అండ్ హైవేస్ రీజనల్ అధికారి రాకేశ్ కుమార్ పాల్గొన్నారు. అదే విధంగా వివిధ జిల్లాల కలెక్టర్లు, జెసిలు వర్చువల్ గా ఈవీడియో సమావేశంలో పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మణిహారం విశాఖ ఉక్కు కర్మాగారం

**చంద్రబాబు కృషితో ఉక్కుకు ఆర్థిక భరోసా**

**విశాఖ ఉక్కు ప్లాంట్ను పునరుజ్జీవింప చేయడానికి అన్ని రకాల సహకరిస్తున్న ఎన్డీఏ సర్కార్**

**తెలుగోళ్ళ త్యాగ ఫలం విశాఖ ఉక్కు సంరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు**



చిత్తూరు : విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు అనే నినాదంతో తెలుగోళ్లు విరోచితంగా కలిసి పోరాడి, ఎన్నో త్యాగాలు చేసి సాధించు సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం ఆంధ్రప్రదేశ్ కు మణిహారమన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషితోనే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా సాధ్యమైందన్నారు. విశాఖ ఉక్కు ప్లాంట్ను పునరుజ్జీవింపజేయడానికి ఎన్ డి ఏ సర్కార్ అన్ని రకాల సహకరిస్తుందని ఆయన అన్నారు. కలకత్తాలో జరిగిన కెమికల్ అండ్ పర్టిలైజర్ స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరైన చిత్తూరు పార్ల మెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు..., విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని ఈ సందర్భ ంగా కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు హస్తినకు వెళ్లినా.., ఏపీకి శుభవార్త తీసుకొస్తున్నారని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు.., విశాఖ ఉక్కు కర్మాగారం అభివృద్ధి కోసం, కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్లో 11.440 కోట్ల రూపాయల ఆర్థిక ప్యాకేజీని ప్రకటిస్తూ.. ఆమోద ముద్ర వేయడమే దీనికి నిదర్శనం అన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారంటే... తన స్వప్రయోజనాల కోసమే తప్ప.., రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేసిన దాఖలాలు లేవని, వైకాపా అధినేత జగన్ బాధ్యతా రాహిత్యాన్ని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ గుర్తు చేశారు. అంతేకాకుండా విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేసి, దోచుకోవాలని నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం చేశారని, ఈ విషయం రాష్ట్ర ప్రజలకు కూడా తెలుసునన్నారు. అయితే ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు నడుంబిగించి, ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖపట్నం సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన తెలియజేశారు. ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు రావడానికి కృషి చేసింది టిడిపి ప్రభుత్వమేనని.., 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ గుర్తు చేశారు. అప్పుడు నష్టాల్లో ఉన్న ఉక్కు కర్మాగారాన్ని కాపాడింది..., నేడు తీవ్ర సంక్షోభంలో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ను గట్టెక్కించింది కూడా.., ఎన్డీఏ నేతృత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని తెలియజేశారాయన. ఈ విషయాలంన్నింటినీ.. పక్కదారి పట్టించేందుకు వైకాపా చేసిన తప్పుడు ప్రచారాలు అన్నీ ఇన్నీ కావని.., విజ్ఞులైన ప్రజలు వీటిని నమ్మే స్థితిలో లేరన్న సత్యాన్ని వైకాపా నేతలు గ్రహించాలని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు వారికి హితవు పలికారు.

# ఎస్ సి ఉపకులాల వర్గీకరణ విచారణ పై వినతులు స్వీకరణ

**కమిషన్ కోరిన మేరకు స్పష్టమైన సమాచారం అందించండి: ఏక సభ్య కమిషన్ ఛైర్మన్**

**గత 6 నెలల కాలంలో ఎస్ సి కులాలపై అఘాయిత్యాలను కట్టడి చేయగలిగాం**

**ఎస్ సి లకు పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు: జిల్లా కలెక్టర్**




(చిత్తూరు, జనవరి 21మనం న్యూస్): ఎస్సి ఉపకులాల వర్గీకరణ విచారణ పై వినతులు స్వీకరణ జరిగిందని ఏక సభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా, ఐ ఏ ఎస్ (రిటైర్డ్) పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరము నందు ఎస్ సి ఉప కులాల వర్గీకరణపై ఏక సభ్య కమిషన్ ఛైర్మన్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలసి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చిత్తూరు జిల్లా ఎస్ పి మణికంఠ చందోలు, తిరుపతి జెసి శుభం బన్సల్, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ ఛైర్మన్ మాట్లాడుతూ ఎస్సి ఉపకులాల వర్గీకరణ పై రాష్ట్రంలోని పలు జిల్లాలలో పర్యటించి వినతులు స్వీకరించటం జరిగిందని, చిత్తూరు జిల్లాలో కూడా వినతులు స్వీకరించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఎస్సి కులాల వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుందన్నారు. నివేదిక తయారీకి అవసరమైన ప్రభుత్వ ఉద్యోగుల సమాచారం, విద్య, రాజకీయ, ఉపాధి, హౌసింగ్, పోలీస్ తదితర అంశాలపై కమిషన్ కోరిన మేరకు స్పష్టమైన సమాచారాన్ని అందించాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కమిషన్ కు వివరిస్తూ.. రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన అనంతరం చిత్తూరు జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, అందులో జిడి నెల్లూరు మరియు పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గాలు ఎస్సి నియోజకవర్గాలుగా ఉన్నాయని తెలిపారు. 2024 సాదారణ ఎన్నికల తరువాత జిల్లాలో ఎస్సి ల సమస్యల పరిష్కారం కొరకు 2 ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, జిల్లాలో ఎస్సి విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేసి సభ్యుల ద్వారా భూ సమస్యలు, ఉపాది కల్పన తదితర అంశాలపై వినతులు స్వీకరించడం జరిగిందన్నారు. ఎస్సి కుల గణన నిర్వహించడం జరిగిందని, ఈ సర్వే ద్వారా 4 వేల అభ్యంతరాలు స్వీకరించడం జరిగిందన్నారు. అభ్యంతరాలను పునః సమీక్షించి చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్ లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఎస్సి లకు చెందిన భూముల దురాక్రమణలపై రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు స్పందిస్తూ గత 6 నెలల కాలంలో ఎస్సి కులాలపై అఘాయిత్యాలను కట్టడి చేయగలిగామన్నారు. జిల్లాలోని ఎస్సి కులాల వారికి భూ హక్కుల పరిరక్షణ, నివాస స్థలాలకు రోడ్డు సౌకర్యం, రక్షిత మంచినీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, సంక్షేమ పథకాలపై ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు.

ఈ సమీక్ష అనంతరం ఎస్ సి ఉప కుల వర్గీకరణపై కమిషన్ ఛైర్మన్ వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమం ద్వారా ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబందించి కమిషన్ కు 394 వినతులు అందాయి. ఈ సమీక్షా సమావేశానికి డిఆర్ఓ మోహన్ కుమార్, డి ఎఫ్ ఓ భరణి, అడిషనల్ ఎస్ పి రాజశేఖర్ రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగరి ఆర్డిఓ లు శ్రీనివాసులు, భవానీ, శ్రీనివాస రాజు, భవానీ శంకరి, ఉమ్మడి చిత్తూరు జిల్లా కు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**గిరిజనుల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తాం**

**ఎస్ పి ఎస్ ఆర్ టి సి వైస్ ఛైర్మన్ మరియు ఎమ్మెల్సీ**





కుప్పం, జనవరి 21 మనం న్యూస్: గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రభుత్వ విప్ మరియు ఎం ఎల్ సి డాక్టర్. కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ తెగల సహకార ఆర్థిక సంస్థ (ట్రైకార్) ఛైర్మన్ బోరగం శ్రీనివాసులు కుప్పం నియోజకవర్గం పర్యటన లో భాగంగా ప్రభుత్వ విప్ మరియు ఎం ఎల్ సి డాక్టర్. కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర ఏ పి ఎస్ ఆర్ టి సి వైస్ ఛైర్మన్ పి ఎస్ మునిరత్నం మరియు ట్రైకార్ సభ్యులతో కలసి రామకుప్పం మండలం వీర్నమలతాండ గిరిజనులతో ముఖాముఖి మరియు కుప్పం మండలం కంగుంది లో యానాదులతో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమా లపై ముఖా ముఖి చేశారుఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు ఎం ఎల్ సి డాక్టర్. కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమానికి సంబందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాగా సహకరిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాల పై అవగాహన పెంచుకుని ఆర్థిక సామాజిక అభివృద్ధి సాధించాలని కోరారు. తాండాలలో ఇక పై మాదకద్రవ్యాల తయారీ, వినియోగం ఉండకూడదని, మారుతున్న తరాలకు అనుగుణంగా చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తమ పిల్లలకు విద్యను అందిస్తూ ఉన్నతమైన భవిష్యత్తు అందివాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కొత్త మార్గాలలో ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఆలోచనలు చేసి నూతన పరిశ్రమలు తీసుకురానున్నారన్నారు. కుప్పం నియోజకవర్గంలో తాండాల అభివృద్ధి లో భాగంగా మహిళల అభ్యున్నతికి రామకుప్పం లో పలు పరిశ్రమల ఏర్పాటుకు ముఖ్యమంత్రి సుముఖంగా ఉన్నారన్నారు.ఆంధ్ర ప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ బోరగం శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ టి ల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ట్రైకార్ సంస్థ చిత్తశుద్ధి తో పనిచేస్తూ ఎస్ టి ల అభివృద్ధి కి అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తద్వారా వారి ఆర్థికాభివృద్ధి కి అన్ని విధాలా తోడ్పడతామన్నారు. కోళ్లు, గొర్రెలు, పశువులు అవసరమైన వారికి పంపిణీకి చర్యలు చేపడతామన్నారు. ఎన్ జి ఓ ల ద్వారా ఆయుష్ మందుల షాపులు, ఆయుష్ వాహనాలు సరఫరా చేస్తామన్నారు. ఈ సందర్భంగా గిరిజనుల సమస్యలను తెలుసుకొని వారి ఆర్థిక అభివృద్ధి కొరకు సంక్షేమ పథకాలను ట్రైకార్ ద్వారా మంజూరు చేయిస్తామని తెలిపారు

ఏ పి ఎస్ ఆర్ టి సి వైస్ ఛైర్మన్ పి ఎస్ మునిరత్నం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా షెడ్యూల్ తెగల వారు ఉన్నారని, మన రాష్ట్రంలో ఎస్ టి ల అభివృద్ధి కి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కుప్పం నియోజకవర్గంలో తాండాలు అధిక శాతం ఉందని, ఇందులో సుగాలి జాతికి చెందిన వారు అధికంగా ఉన్నారన్నారు. యనాదులు ఆర్థికంగా వెనుకబడినట్లు గుర్తించామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యతో భవిష్యత్ మారుతుందని, తమ పిల్లలకు విద్యను నేర్పాలన్నారు.



## ఫ్లెమింగో ఫెస్టివల్ ముగింపు వేడుకల్లో

# శ్రీసిటీ ఎండీకి మంత్రి సత్కారం

శ్రీసిటీ, జనవరి 21: సోమవారం రాత్రి సూళ్లూరుపేట జూనియర్ కాలేజీ మైదానంలో జరిగిన మూడు రోజుల పక్షుల పండుగ ముగింపు వేడుకలలో రెవిన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి %డ% జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ పండుగ నిర్వహణలో ప్రముఖ పాత్ర పోషించిన శ్రీసిటీ ఎండీ డా. రవీంద్ర సన్నారెడ్డిని జ్ఞాపికతో సత్కరించారు. పర్యావరణ పరిరక్షణ, సిఎస్ఆర్, జీవ వైవిధ్యం వంటి అంశాలపై పారిశ్రామిక వర్గాలు, నిపుణులతో శ్రీసిటీలో జయప్రదంగా సదస్సులను నిర్వహించడంపై రవీంద్ర సన్నారెడ్డిని మంత్రి అభినందించారు. పండుగ నిర్వహణలో శ్రీసిటీ సహాయ సహకారాలను కొనియాడిన కలెక్టర్ డా.వెంకటేశ్వర్, రాష్ట్ర ఆదాయం, ఉపాధి కల్పన, సామాజిక సేవలో శ్రీసిటీ పాత్రను హైలైట్ చేశారు. మంత్రి, జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలుపిన డాక్టర్ సన్నారెడ్డి, సుస్థిర పారిశ్రామిక వృద్ధి, పర్యావరణ నిర్వహణకు శ్రీసిటీ కట్టుబడి ఉంటుందన్నారు. జీవవైవిధ్యం పట్ల ప్రజల బాధ్యతను పెంపొందించడానికి ఈ పక్షుల పండుగ ఒక ప్రత్యేకమైన వేదికగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ ఎన్.విజయశ్రీ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, బొజ్జల సుధీర్, కురుగుండ్ల రామకృష్ణ, పాశం సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

నగరపాలక సంస్థ పరిధిలోని ఎస్.టి.వి.నగర్, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను మంగళవారం ఉదయం ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల మేరకు కార్పొరేటర్ ఆంజనేయులు తో కలసి పరిశీలించారు. ప్రధాన దారులతో పాటు, సందుల్లో పారిశుద్ధ్య పనులు పరిశీలించగా మురుగు కాలువలు పాడై , చెత్త నిల్వ ఉండడంతో సంబంధిత అధికారులను మందలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన వీధులే కాకుండా చిన్నచిన్న వీధుల్లో కూడా మురుగునీటి కాలువలు, రోడ్లు శుభ్రంగా ఉంచాలని అన్నారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయాలని అన్నారు. మురుగునీటి కాలువలు, రోడ్ల మరమ్మత్తులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజలు, దుకాణదారులు పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మీ ఇంటి వద్దకు వచ్చే తమ సిబ్బందికి చెత్త ఇచ్చి సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. లలిత, డి.సి.పి. మహాపాత్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# జనవరి 23 నుండి తిరుపతిలో ఏరోజుకారోజు ఎస్ ఎస్ డి టోకెన్లు



తిరుపతి(టీటీడి),జనవరి21,మనం న్యూస్:శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు టీటీడీ గతంలో మాదిరిగానే జనవరి 23వ తారీకు నుండి ఏ రోజు కా రోజు ఎస్ ఎస్ డి టోకెన్లను అందించనుంది. ఈ టోకెన్లను భక్తులు అలిపిరి దగ్గర ఉన్న భూదేవి కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ వద్దనున్న విష్ణు నివాసం, బస్టాండ్ వద్దనున్న శ్రీనివాసం కౌంటర్లలో గతంలో మాదిరిగానే ఎస్ ఎస్ డి టోకెన్లను పొందవచ్చు.

## ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికెట్స్ ప్రధానం



అన్వేష్ రెడ్డి( హెల్త్ ఆఫీసర్, నగరపాలక సంస్థ తిరుపతి) :తిరుపతి జనవరి 21 మనం న్యూస్ : ప్రతి ఆహార సంబంధమైన వ్యాపారస్తుడు పోస్టాక్ శిక్షణా పొందిన హొటల్స్ మరియు ఇతర ఆహార సంస్థల యజమానులకు గత నెలలో తిరుపతిలోని డిఆర్డిఏ మీటింగ్ హాలు నందు ఒక్కరోజు ఇచ్చిన కార్యక్రమాన్ని కెవిజివిఎం సౌత్ ఇండియా టీం నిర్వహించారు, ఇందులో శిక్షణ పొందిన వారందరికీ తిరుపతి మున్సిపల్ కార్యాలయంలోని హెల్త్ ఆఫీసర్ చాంబర్లో అన్వేష్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగిందని కెవిజివిఎం తిరుపతి జిల్లా టీం లీడర్ టీ పార్వతీ మరియు ఎన్ దొరస్వామి తెలియజేశారు.ఈ ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ ఆహార పదార్థాల సరఫరా యజమానులు కచ్చితంగా పోస్టాక్ ట్రైనింగ్ పొంది సర్టిఫికేషన్ కలిగి ఉండాలని, అలాగే ప్రతి వ్యాపారస్తుడు వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార భద్రత, నాణ్యత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని క్లీన్ ఫుడ్ తయారు చేయాలని ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, కల్తీ ని గుర్తించాలని, ఫుడ్ కలర్స్, అజినోమోటో టేస్టీ సాల్టును వాడకూడదని వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. అలాగే మొదటి దశలో ట్రైనింగ్ సర్టిఫికెట్ వందమందికి ఇస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కె వి జి వి ఎం ఎగ్జిక్యూటివ్ సీఎం దొరస్వామి, పి లలిత, కన్నయ్య మరియు హొటల్, ఫాస్ట్ ఫుడ్ టిఫిన్ సెంటర్ బేకరీ సమోసా జిలేబి స్వీట్స్ టీ స్టాల్స్ చిప్స్ చికెన్ పకోడా బజ్జీ సెంటర్స్, జూ సెంటర్స్ బిర్యానీ పాయింట్స్, జూస్ సెంటర్స్, మెస్సులు నిర్వహించు యజమానులు లు పాల్గొన్నారు.

# చంద్రబాబు కృషితో ఉక్కుకు ఆర్థిక భరోసా

**తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి. నరసింహ యాదవ్**




ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్రరాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారం అని వేలాది మంది తెలుగోళ్ళు కలిసి వీరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ కర్మాగారాన్ని పునరుజ్జీవింపజేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోందని ఇందుకు నిదర్శనమే విశాఖ స్టీల్ ప్లాంట్ పరిశ్రమకు కేంద్రం నుంచి 11, 440 వేల కోట్ల రూపాయలు ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదించినట్లు తిరుపతి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు జి నరసింహ యాదవ్ తెలిపారు. మంగళవారం ఉదయం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండి. కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడతానని సీఎంగా జగన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళవాడని నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం తగిన నిధులు రాబట్టుకోవడానికి ఢిల్లీ వెళ్తున్నారని ఆయన తెలిపారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లోకూరుకుపోయిందని . ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంప్ భరత్ తదితరులు విను వెంటనే 1650 కోట్ల రూపాయలను విడుదల చేసిందన్నారు జగన్ ఈ ఐదేళ్ల కాలంలో తన సొంత ప్రయోజనం కోసమే ఢిల్లీ వెళ్లి వచ్చారని రాష్ట్ర ప్రయోజనాలను విశ్వమీచరణ యాదవ్ విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# విశాఖ ఉక్కుకు చంద్రబాబు కృషితో పునర్జవం..

**సత్ఫలితానిచ్చిన చంద్రన్న హస్తిన పర్యటనలు...**

**ఉక్కుకు నిధుల విడుదలతో విమర్శలు చేసిన నోళ్లకు మూతలు...**

**నవ్విన నాప చేనును పండించిన యన్డప్ పభ్రుత్వం...**

**వైసీపీ అసత్య పచ్రారానికి నిధులుతో సమాధానం ...**

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,**

చంద్రగిరి, జనవరి 21 మనం న్యూస్ : విశాఖ ఉక్కుకు చంద్రబాబు నాయుడు కృషితో పునర్జీవం కలిగిందని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేస్తున్నదని చేసిన అసత్య ప్రచారాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ధీటుగా, ఘాటుగా తిప్పి కొట్టారు. మంగళవారం మీడియా సమావేశంలో నాని మాట్లాడుతూ

చంద్రన్న చేపట్టిన హస్తిన పర్యటనలు సత్ఫలితాన్ని ఇచ్చాయని, అందులో భాగంగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చొరవతో విశాఖ ఉక్కు పరిశ్రమకు జీవసత్వులు నింపడానికి 11,440 కోట్ల రూపాయల ఆర్థిక ప్యాకేజీ మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఈ నిధుల విడుదలతో అసత్య ప్రచారాలను చేసిన వైసిపి నోళ్లు మూతలు పడ్డాయి అన్నారు. నవ్విన నాప చేనులో ఎన్డీఏ ప్రభుత్వం

**మంచి పంటను పండించిందని, వైసిపి అసత్య ప్రచారాలను తిప్పి కొట్టగలిగిందని అన్నారు.**

ఈ పరిణామం ఉత్తరాంధ్ర ప్రజలకే కాక, యావత్ ఆంధ్రప్రదేశ్ కే

గొప్ప శుభవార్త అని తెలిపారు. ఈ నిర్ణయం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన కృషి అమోఘమని చెప్పవచ్చని తెలిపారు.




**విశాఖ ఉక్కు ఎందుకు ముఖ్యం?**

విశాఖ ఉక్కు ఎందుకు ముఖ్యం అన్న విషయాన్ని ఎంతో వివరంగా నాని తెలియజేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ఉత్తరాంధ్ర ప్రాంతానికి గుండె లాంటిదని, లక్షలాది మంది ప్రజల జీవనోపాధికి ఆధారమన్నరు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు విశాఖ ఉక్కే ప్రధాన బలం అని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతంకు విశాఖ ఉక్కు కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. దేశీయ ఉక్కు ఉత్పత్తిలో విశాఖ ఉక్కుకు ప్రత్యేక స్థానం ఉందని గుర్తు చేశారు. పలుమార్లు హస్తినకు వెళ్లి తన పైన ఉన్న కేసులను ఎత్తివేయాలి అనే ప్రయత్నం చేసిన జగన్మోహన్ రెడ్డి తన చెంచాగాళ్లతో, పేటీఎం బ్యాచ్తో చంద్రన్న ఢిల్లీ పర్యటనలను నోటికొచ్చినట్లు విమర్శింపజేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు తరచుగా దిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరిపి విశాఖ ఉక్కు సమస్యను ప్రస్తావిస్తూ వచ్చారని, అది నేడు నిధుల విడుదలకు ముఖ్య కారణమయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం కలిగి ఉండటం, కేంద్ర ప్రభుత్వంతో మంచి సంబంధాలు ఏర్పరచుకోవడం ద్వారా విశాఖ ఉక్కును కాపాడుకునే అనుకూల వాతావరణాన్ని ఏర్పరచగలిగారని చెప్పారు. విశాఖ ఉక్కు పరిరక్షణ ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలకు గళంగా మారటం, చంద్రన్న దీక్ష దానికి తోడవటంతో నిధుల విడుదల కావటం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నష్టాలతో సతమతమవుతోన్న విశాఖ ఉక్కును ప్యాకేజీ ద్వారా నష్టాల నుంచి గట్టెక్కించడం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ నిధులతో కార్మికులకు జీతాలు ఇవ్వటమే కాక, పరిశ్రమను ఆధునికరించవచ్చు అన్నారు. పరిశ్రమను ఆధునీకరిస్తే ఉత్పత్తి పెంచవచ్చని,తద్వారా పరిశ్రమలోని కార్మికులకు మెరుగైన ఉపాధి కల్పించి ఉద్యోగ భద్రత ను ఇవ్వచ్చు అని చెప్పారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు చేయవచ్చును కానీ సద్విమర్శలు చేయటం మంచిదన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న మంచిని చూసి సంతోషించాలే కానీ ఓర్వలేని కుబుద్ధితో ఆవాకులు చావాకులు పేలటం ప్రజలు సహించరని వైసీపీ పేటీఎం బ్యాచ్ తెలుసుకుంటే మంచిది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో విజ్ఞత కలిగిన వారని ప్రపంచమంతా మెచ్చుకుంటూ ఉంటే ఇక్కడ ఉన్న తాడేపల్లి చెంచా గాళ్లు అర్థం లేని మాటలు మాట్లాడటం సరికాదన్నారు. ఏది ఏమైనా చంద్రన్న చేసిన ఢిల్లీ పర్యటనలు రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికే అని విశాఖ ఉక్కు విడుదలైన నిధులతో పాటు , గత కొన్ని రోజులకు ముందు ప్రధానమంత్రి మోడీ చేసిన ప్రారంభోత్సవాలు, మొన్నటి రోజున కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన ప్రారంభాలతో పాటు పలు అంశాలు ఇప్పటికే రుజువు చేశాయని తెలిపారు. ఇవన్నీ చంద్రన్న నిబద్ధతకు కొలమానాలని ఎమ్మెల్యే నాని వివరించారు.

# విశాఖ ఉక్కుకు చంద్రబాబు కృషితో పునర్జవం...

**సత్ఫలితానిచ్చిన చంద్రన్న హస్తిన పర్యటనలు...**

**ఉక్కుకు నిధుల విడుదలతో విమర్శలు చేసిన నోళ్లకు మూతలు..**

**వైసీపీ అసత్య పచ్రారానికి నిధులుతో సమాధానం ...**

లిచిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

(చిత్తూరు జనవరి 21 మనం న్యూస్ ): విశాఖ ఉక్కుకు చంద్రబాబు నాయుడు కృషితో పునర్జీవం కలిగిందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేస్తున్నదని చేసిన అసత్య ప్రచారాన్ని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల ధీటుగా,తిప్పి కొట్టారు. మంగళవారం మీడియా సమావేశంలో గురజాల మాట్లాడుతూ

చంద్రన్న చేపట్టిన హస్తిన పర్యటనలు సత్ఫలితాన్ని ఇచ్చాయని, అందులో భాగంగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చొరవతో విశాఖ ఉక్కు పరిశ్రమకు జీవసత్వులు నింపడానికి 11,440 కోట్ల రూపాయల ఆర్థిక ప్యాకేజీ మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఈ నిధుల విడుదలతో అసత్య ప్రచారాలను చేసిన వైసిపి నోళ్లు మూతలు పడ్డాయి అన్నారు. నవ్విన నాప చేనులో ఎన్డీఏ ప్రభుత్వం

మంచి పంటను పండించిందని, వైసిపి అసత్య ప్రచారాలను తిప్పి కొట్టగలిగిందని అన్నారు.

ఈ పరిణామం ఉత్తరాంధ్ర ప్రజలకే కాక, యావత్ ఆంధ్రప్రదేశ్ కే

గొప్ప శుభవార్త అని తెలిపారు. ఈ నిర్ణయం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన కృషి అమోఘమని చెప్పవచ్చని తెలిపారు.



**విశాఖ ఉక్కు ఎందుకు ముఖ్యం?**

విశాఖ ఉక్కు ఎందుకు ముఖ్యం అన్న విషయాన్ని ఎంతో వివరంగా గురజాల తెలియజేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ఉత్తరాంధ్ర ప్రాంతానికి గుండె లాంటిదని, లక్షలాది మంది ప్రజల జీవనోపాధికి ఆధారమన్నరు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు విశాఖ ఉక్కే ప్రధాన బలం అని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతంకు విశాఖ ఉక్కు కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. దేశీయ ఉక్కు ఉత్పత్తిలో విశాఖ ఉక్కుకు ప్రత్యేక స్థానం ఉందని గుర్తు చేశారు. పలుమార్లు హస్తినకు వెళ్లి తన పైన ఉన్న కేసులను ఎత్తివేయాలి అనే ప్రయత్నం చేసిన జగన్మోహన్ రెడ్డి తన చెంచాగాళ్లతో, పేటీఎం బ్యాచ్తో చంద్రన్న ఢిల్లీ పర్యటనలను నోటికొచ్చినట్లు విమర్శింపజేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు తరచుగా దిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరిపి విశాఖ ఉక్కు సమస్యను ప్రస్తావిస్తూ వచ్చారని, అది నేడు నిధుల విడుదలకు ముఖ్య కారణమయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం కలిగి ఉండటం, కేంద్ర ప్రభుత్వంతో మంచి సంబంధాలు ఏర్పరచుకోవడం ద్వారా విశాఖ ఉక్కును కాపాడుకునే అనుకూల వాతావరణాన్ని ఏర్పరచగలిగారని చెప్పారు. విశాఖ ఉక్కు పరిరక్షణ ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలకు గళంగా మారటం, చంద్రన్న దీక్ష దానికి తోడవటంతో నిధుల విడుదల కావటం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నష్టాలతో సతమతమవుతోన్న విశాఖ ఉక్కును ప్యాకేజీ ద్వారా నష్టాల నుంచి గట్టెక్కించడం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ నిధులతో కార్మికులకు జీతాలు ఇవ్వటమే కాక, పరిశ్రమను ఆధునికరించవచ్చు అన్నారు. పరిశ్రమను ఆధునీకరిస్తే ఉత్పత్తి పెంచవచ్చని,తద్వారా పరిశ్రమలోని కార్మికులకు మెరుగైన ఉపాధి కల్పించి ఉద్యోగ భద్రత ను ఇవ్వచ్చు అని చెప్పారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు చేయవచ్చును కానీ సద్విమర్శలు చేయటం మంచిదన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న మంచిని చూసి సంతోషించాలే కానీ ఓర్వలేని కుబుద్ధితో ఆవాకులు చావాకులు పేలటం ప్రజలు సహించరని వైసీపీ పేటీఎం బ్యాచ్ తెలుసుకుంటే మంచిది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో విజ్ఞత కలిగిన వారని ప్రపంచమంతా మెచ్చుకుంటూ ఉంటే ఇక్కడ ఉన్న తాడేపల్లి చెంచా గాళ్లు అర్థం లేని మాటలు మాట్లాడటం సరికాదన్నారు. ఏది ఏమైనా చంద్రన్న చేసిన ఢిల్లీ పర్యటనలు రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికే అని విశాఖ ఉక్కు విడుదలైన నిధులతో పాటు , గత కొన్ని రోజులకు ముందు ప్రధానమంత్రి మోడీ చేసిన ప్రారంభోత్సవాలు, మొన్నటి రోజున కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన ప్రారంభాలతో పాటు పలు అంశాలు ఇప్పటికే రుజువు చేశాయని తెలిపారు. ఇవన్నీ చంద్రన్న నిబద్ధతకు కొలమానాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ వివరించారు.

## ఎస్ఆర్ పురం ప్రెస్ డైరీ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్



ఎస్ఆర్ పురం జనవరి 21 (మనం న్యూస్ )..ఎస్ ఆర్ పురం మండలం కార్యాలయంలో ప్రెస్ డైరీని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆవిష్కరించారు మీడియా మిత్రులందరికి ప్రెస్ డైరీని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అందించారు అలాగే ఎస్ఆర్ పురం మండలంలో జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు అనంతరం అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ను మీడియా మిత్రులందరూ ఘనంగా సన్మానించి సత్కరించారు ఈ కార్యక్రమంలో తిరుమల నరేష్ వెంకటేష్ బాలాజీ కందస్వామి మునికృష్ణ సతీష్ దేవరాజులు భూపతి తదితరులు పాల్గొన్నారు

## కీటకాల ద్వారా సంక్రమించే వ్యాధులపై అంతర్జాతీయ సెమినార్




చెన్నై, జనవరి 21 మనం న్యూస్ : చెన్నై సవిత ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నీకల్ సైన్సెస్ (సీమాట్స్) లో మంగళవారం కీటకాల ద్వారా సంక్రమించే వ్యాధులపై అంతర్జాతీయ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ చాప్టర్ ఫార్ వెక్టర్ ఏంకాలజీ, అకాడమీ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఎంటమాలజీల సంయుక్త నిర్వహణలో జరిగింది. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఈ వ్యాధి నివారణలో ఎంకమాలజీ వైద్య నిపుణుల పాత్ర కీలకమని అభిప్రాయ పడ్డారు. అయితే వారి పాత్ర పరిమితంగా ఉందని తెలిపారు. ఏడాది మూడవ స్థానంలో నిలిచిందని అన్నారు. తిరిగి మొదటి స్థానం చేరుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్ పాల్ యాదవ్, దీపక్ నెల్లస్వామి, నార్బర్ట్ బెకర్, షీజా వర్గీస్, ముత్తుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీ పరిశ్రమచే చెరివిలో మూడు రోజుల ఉచిత కంటి వైద్య శిబిరం

**మొదటిరోజు 145 మందికి పైగా కంటి పరీక్షలు**








శ్రీసిటీ, జనవరి 21, 2025:శ్రీసిటీలోని టిల్ హెల్త్ కేర్ పరిశ్రమ తన కార్పొరేట్ సామాజిక భాధ్యత కార్యక్రమాల్లో భాగంగా శ్రీసిటీ ఫౌండేషన్ తో కలిసి చెరివి గ్రామంలో మంగళవారం నుంచి మూడు రోజుల ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించింది. శ్రీసిటీలో శంకర నేత్రాలయ ఆసుపత్రికి చెందిన ప్రముఖ కంటి డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది శిబిరంలో వైద్య సేవలు అందించారు.

మొదటిరోజు 145 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కంటి చుక్కలు మరియు మందులను టిల్ హెల్త్ కేర్ పరిశ్రమ యాజమాన్యం ఉచితంగా పంపిణీ చేశారు. కంటి సమస్యలున్న వారిని గుర్తించి ఉచితంగా కంటి అద్దాలు కూడా అందచేస్తామని తెలిపారు. మరో రెండు రోజులు ఇదే తరహాలో శిబిరం కొనసాగుతుందన్నారు.

టిల్ చొరవను కొనియాడిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి , ఇటువంటి సీఎస్ఆర్ కార్యక్రమాలు పేదవారి ఆరోగ్య సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. శ్రీసిటీలోని మరిన్ని కంపెనీలు ఇలాంటి ఆరోగ్య సంరక్షణ శిబిరాలను నిర్వహించడానికి ముందుకు వస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

టిల్ హెల్త్ కేర్ ప్లాంట్ ఆపరేషన్స్ హెడ్ అరుణ్ మంగ్లా, వైస్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్ రాఠి, మార్కెటింగ్ మేనేజర్ మనోజ్ నాయర్, హెచ్ఆర్ మేనేజర్ రవి చంద్ర, శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) రమేష్ కుమార్, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్రకుమార్ శిబిరంలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ దొరబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు..

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**





చిత్తూరు::చిత్తూరు జిల్లా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ శ్రీ దొరబాబు గారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు. టిడిపి ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేసి, ఎన్నో పదవులు అలంకరించి, వాటికి వన్నె తెచ్చి.., తెలుగు తమ్ములందరికీ స్ఫూర్తిగా నిలిచిన... దొరబాబు గారు.., ఇలాంటి జన్మదిన వేడుకలను మరిన్ని జరుపుకోవాలని.., ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసా వాచా దేవుని ప్రార్థిస్తున్నట్లు చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు తెలిపారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారి సూచన మేరకు...చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్సీ దొరబాబుకు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారి తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ కార్యాలయం సిబ్బంది

## ఉగ్రవాద కాల్పుల్లో జవాను వీరమరణం..

**ఘన నివాళి అర్పించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..**



చిత్తూరు : చిత్తూరు జిల్లా, బంగారు పాళెం మండలం,రాగిమాని పెంట గ్రామానికి చెందిన వరదరాజులు, సెల్వి దంపతుల పెద్ద కుమారుడు పంగల కార్తీక్.., సోమవారం కాశ్మీర్ లో చోటు చేసుకున్న ఉగ్రవాద కాల్పుల్లో వీరమరణం పొందారు. వీర జవాన్ కు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఘన నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్తీక్ కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలుస్తాయని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన పంగల కార్తీక్ త్యాగం మరువలేదని, తెలుగు జాతి తరపున వీర జవానుకు జోహార్లు అర్పిస్తున్నట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు తెలిపారు.

## ఆర్మీ జవాన్ కార్తీక్ వీరోచిత పోరాటాన్ని భరతజాతి మరవదు

**పూతలపట్టు ఎమ్మెల్యే 4కలికిరి మురళీమోహన్**




బంగారుపాలెం జనవరి 21 మనం న్యూస్: భారత దేశ సంరక్షణ కోసం బంగారు పాల్యం ముద్దుబిడ్డ ఆర్మీ జవాన్ కార్తీక్ హీరోచిత పోరాటాన్ని భారతజాతి ఎన్నటికీ మరువదని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. నార్త్ జమ్మూ కాశ్మీర్లో ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదులకు మధ్య జరిగిన దాడుల్లో కార్తీక్ మృతి చెందడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలియపరిచారు. కార్తీక్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఆర్మీ జవాన్ కార్తీక్ యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన కార్తీక్ సైన్యంలో చేరి దేశం కోసం తన ప్రాణాలని తృణప్రాయం గా ఒడ్డారని తెలిపారు. కార్తీక్ ప్రాణ త్యాగాన్ని దేశం ఎన్నటికి మరిచిపోదని వారి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు.

## సచివాలయం పెట్రేషన్ క్యాలెండర్ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్.



. బంగారు పాల్యం జనవరి 21 మనం న్యూస్ చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమంత్ కుమార్. చేతుల మీదుగా మంగళవారం సచివాలయం ఉద్యోగుల ప్రిపరేషన్ పోస్టర్ క్యాలెండర్ జిల్లా కలెక్టర్ సుమంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళవారం.. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చాలా సంతోషంగా ఉందని సచివాలయం సిబ్బంది సచివాలయం డిజిటల్ అసిస్టెంట్. వెంకటేశులు తెలిపారు. అలాగే పంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తామని అన్నారు. గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు. సమస్యలను జిల్లా సాయి అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యను పరిష్కారమని అన్నారు. ఈ విషయాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్. జిల్లా ఉపాధ్యక్షులు మండల అధ్యక్షులు ఎన్ శరవణ కుమార్ సభ్యులు భరత్. ఎన్ రూపేష్ కుమార్ పలువురు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడుల్లో పలువురికి రిమాండ్



పుంగనూరు జనవరి 21 మనం న్యూస్ : వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ఎక్సైజ్ దాడుల్లో పలువురికి రిమాండ్ విధించినట్లు పుంగనూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి తెలిపారు ఆయన కథనం మేరకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పుంగనూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మండలంలోని బోడేవారిపల్లి క్రాస్ వద్ద దాడులు నిర్వహించగా అదే గ్రామానికి చెందిన వెంకటేష్ ను అదుపులోకి తీసుకొని అతని నుంచి 30 లీటర్ల నాటు సారా సీజ్ చేయడంతో పాటు చౌడేపల్లి మండలం మిట్టూరు బస్ స్టాప్ వద్ద జరిగిన దాడులు మిట్టూరుకు చెందిన సుకన్య ను అదుపులోకి తీసుకొని ఆమె నుంచి 32 డిప్స్ ఒరిజినల్ ఛాయిస్ విస్కీ ప్యాకెట్లు కర్ణాటక మద్యం ను సీజ్ చేసి పుంగనూరు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్కు ఆదేశించినట్లు ఆయన వివరించారు అదేవిధంగా నాటు సారా తయారీదారులుగా అనుమానితులైన సోమల మండలంలోని గాంధీ నగర్ కు చెందిన భాస్కర్ కిరణ్ రాజేష్ లను తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు ఈ దాడుల్లో చిత్తూరు ఈఎస్పిఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ పుంగనూరు ఎక్సైజ్ ఎస్సై వేణుగోపాల్ రెడ్డి హెడ్ కానిస్టేబుళ్లు సుబ్రమణ్యం గౌడ్ నాగరాజా కానిస్టేబుళ్లు నరేంద్ర కిషోర్ వినోద్ దొరబాబు శ్వేత మమత రాజేశ్వరిలు పాల్గొన్నారు.

## బీజేపీ రాజంపేట జిల్లా అధ్యక్షులుగా సాయిలోకేష్ రెండోసారి ఏకగ్రీవం ఎన్నిక

**శుభాకాంక్షలు తెలియజేసిన మదనపల్లి బీజేపీ నాయకులు**



మదనపల్లి, జనవరి 21, మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాజంపేట జిల్లా అధ్యక్షులుగా సాయి లోకేష్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ నాయకులు బ్రహ్మం మరియు అంకాల రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన సాయి లోకేష్ కు మదనపల్లి బీజేపీ నాయకులు రాజంపేట జిల్లా ప్రధానకార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్, ఆకుల కృష్ణమూర్తి, నాగరాజు, భవాని తదితరులు సన్మానించి, శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా బీజేపీ బలోపేతం చేయడానికి సాయిలోకేష్ కృషి అభినందనియం అన్నారు. నాయకులు, కార్యకర్తలు అందరిని కలుపుకుపోతు బీజేపీ పార్టీని గ్రామస్థాయి నుండి పటిష్టం చేస్తున్నారని తెలిపారు.

## శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి సన్నిధిలో అపోలో హాస్పిటల్ చైర్మన్ ప్రతాప్ శ్రీ రెడ్డి



కాణిపాకం జనవరి 21 మనం న్యూస్సీ.. స్వామివారిని దర్శించుకున్న అపోలో హాస్పిటల్ చైర్మన్ శ్రీ ప్రతాప్ సి రెడ్డి గారు, మరియు వైస్ చైర్మన్ శ్రీ ప్రితా రెడ్డి గారు, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## గార్డెన్స్ అభివృద్ధికి స్థలాలను పరిశీలించారు




శ్రీ స్వామి వారి దేవస్థానం నందు చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (చూడా) చైర్మన్ శ్రీ కటారి హేమలత గారు, కాణిపాకం దేవాలయం నందు చూడా ఆధ్వర్యంలో 10,00,000 రూపాయలతో గార్డెన్స్ అభివృద్ధికి చేయడానికి ముందుకు వచ్చారు, ఈరోజు దేవస్థానం కార్యనిర్వహణధికారి శ్రీ పెంచల కిషోర్ గారితో కలిసి స్థలాలను పరిశీలించారు, అంతకుముందు స్వామివారిని దర్శించుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, చూడా అధికారులు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ పురంలో మహిళా డిగ్రీ కళాశాల స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్..



ఎస్ఆర్ పురం జనవరి 21( మనం న్యూస్ ) ఎస్ఆర్ పురం మండలం లో జిల్లా పరిషత్ హై స్కూల్ ఎస్ ఆర్ పురం నందు మంగళవారం మధ్యాహ్నం నూతన మహిళ డిగ్రీ కళాశాల స్థాపన కు ప్రభుత్వ విప్ మరియు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ ప్రభుత్వం తరపున పరిశీలనకు విచ్చేసిన రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగలింగారెడ్డి వారిచే స్థలం పరిశీలించారు పివికేఎన్ కాలేజ్ ప్రిన్సిపాల్ జీవనజ్యోతి పాల్గొన్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర చిత్తూరు ప్రెస్ క్లబ్ డైరీ ఎమ్మెల్యే థామస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లోకనాథ పిళ్ళై, ఎంపీడీవో మోహన్ మురళి ,మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు,ఎంఈఓలు అరుణాచల రెడ్డి , సబర్మతి , ఎస్ఐ సుమన్ హెచ్ఎం శ్రీనివాస రావు పాఠశాల చైర్మన్ ప్రభాకర్ కలిసి స్థలం పరిశీలించారు.పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బట్టే సుబ్రహ్మణ్యం, మరకాలకుప్పం రామయ్య లకు ఘన సన్మానం



వెదురు కుప్పం.మనం న్యూస్ జనవరి 21 : వెదురు కుప్పం మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల వెదురు కుప్పం మండలానికి చెందిన బట్టే సుబ్రమణ్యంకు (వైకాపా జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులుగా),మరకాల కుప్పం రామయ్యకు(జిల్లా వైకాపా కార్యనిర్వహక కార్యదర్శి గా) జిల్లాస్థాయి పదవులు కట్టబెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బట్టే సుబ్రమణ్యం, మరకాల కుప్పం రామయ్య లను స్థానిక నాయకులు మంగళవారం సాయంత్రం వెదురు కుప్పం లో ఘనంగా సన్మానించారు.తమపై నమ్మకంతో జిల్లా స్థాయి పదవులు కట్టబెట్టిన వైసిపి జిల్లా స్థాయి పెద్దలు మాజీ డిప్యూటీ సీఎం కే నారాయణస్వామి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జీలు విజయానంద రెడ్డి, కృపా లక్ష్మి లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా నేత పేట ధనంజయల్ రెడ్డి, నాయకులు పెద్దిరెడ్డి,పురంధర్ రెడ్డి, చిరంజీవి రెడ్డి, రమేష్ రెడ్డి, నరేష్ రెడ్డి, వాసు, మోహన్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కుమారుడు జునైద్ జన్మదిన వేడుకలు

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు




మదనపల్లి, జనవరి 21, మనం న్యూస్ : మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా తనయుడు జునైద్ అక్బరి జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు షంషీర్, రఘుపతినాయుడు, జేసీబీ మధు, టౌన్ బ్యాంకు డైరెక్టర్ దేవేంద్ర, బాబా తదితరులు దుశ్శలువతో సన్మానించి, పుష్ప గుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ పార్టీలో తమ యువ నాయకుడు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఆయన భవిష్యత్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, దేవుడు ఆయనకు ఆరోగ్యం నిండు నూరేళ్లు ఇవ్వాలని కోరుకుంటున్నామని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొన్నారు. అదేవిధంగా అనాధ ఆశ్రమంలో చిన్నారులకు అన్నదానం చేసారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో, రాష్ట్ర మంత్రివర్యులు లోకేష్ బాబుతో మాజీ ఎమ్మెల్యేలు ఎస్ సి వి నాయుడు సత్ర వాడ మునిరామయ్య

### మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై నేడు సమీక్ష సమావేశాలు

# అన్ని శాఖల అధికారులు పాల్గొనాలన్న ఈవో బాపిరెడ్డి

### పాల్గొన్న కలెక్టర్ వెంకటేశ్వరన్

శ్రీకాళహస్తి జనవరి 21 మనం న్యూస్: సమన్వయ సమావేశాలు సఫలం... శివరాత్రిలో కనిపించని సమన్వయం... సామాన్య భక్తులకు దేవుడే దిక్కు... వీఐపీల సేవలో అధికారులు... మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కోసం దేవస్థానం అధికారులు తర్జన భర్జనలు పడతారు. సమావేశాలు, సమీక్షలు, పరిశీలనలు, తనిఖీలు అన్నీ నిర్వహిస్తారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేస్తారు. సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తామని పెద్దపెద్ద మాటలు చెబుతారు. క్యూలో భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని... త్వరగా దర్శనం చేయిస్తామని.... సురక్షితంగా బయటకు పంపుతామని రొటీన్ డైలాగులు చెబుతారు. భక్తులకు ఎటువంటి సమస్య రాకుండా చూస్తామని రాజకీయ నాయకుల్లాగా హామీలిస్తారు. అయితే మహాశివరాత్రి రోజుకు ఇవేవీ కనిపించవు. క్యూలోని భక్తులు నిస్సహాయంగా, నీరసించి జరుగుతున్న వాటిని కళ్ళప్పగించి చూడాల్సిందే. కొన్ని శాఖల ప్రభుత్వ అధికారులు గుంపులు గుంపులుగా అడ్డదారుల్లో దౌర్జన్యం చేసి దర్జాగా వెళ్లి దర్శనం చేసుకుంటారు. బందోబస్తులో ఉన్న పోలీసులు కూడా వారికి సహకారం అందిస్తారు. సామాన్య భక్తులకు, ప్రెస్ వారికి ఎటువంటి సహాయం ఉండదు. సహకారం అంతకన్నా ఉండదు. పైగా బెదిరింపులు. హామీలిచ్చిన దేవస్థానం అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరు. సామాన్య భక్తులకు దేవుడే దిక్కుగా మారతాడు. మహాశివరాత్రి ఉత్సవాలతో పాటు




ఆడికృత్తిక... విజయదశమి.... కార్తీకమాసం లాంటి ఉత్సవాలు దేవస్థానంలో జరుగుతూనే ఉంటాయి. వీటికోసం విద్యుత్ దీపాల అలంకరణ పేరుతో లక్షల రూపాయల నిధులు వృధా అవుతున్నాయి. దేవస్థానమే విద్యుత్ దీపాల అలంకరణ చేపట్టే అవకాశాలున్నా నాయకులు, కాంట్రాక్టర్ల సేవలో తరించే అధికారులు ఆ పనులు చేయరు.

విద్యుత్ దీపాలను దేవస్థానమే కొనుగోలు చేసి శాశ్వత అలంకరణ చేసే అవకాశం ఉంది. మరుగుదొడ్లు, మూత్ర శాలలు ఉండవు. కానీ కాంట్రాక్టర్లకు ఉపాధి కల్పించడానికి అధికారులు అటువంటి పనులు చేయరు. మహాశివరాత్రికి ప్రత్యేక దర్శనం టికెట్లను ఒకటి, రెండు రోజులు ముందు నుంచి విక్రయిస్తారు. ఒకే కౌంటర్ ఏర్పాటు చేస్తారు. రద్దీ పెరిగితే కౌంటర్ మూసేస్తారు. మళ్లీ తెరుస్తారు. రద్దీ ఉంటే మళ్ళీ మూతే. భక్తులతో అధికారులు ఈ విధమైన దాగుడుమూతలు ఆడుతారు. వారం రోజులు ముందు నుంచే ప్రత్యేక టికెట్లు అమ్మకం చేపడితే బాగుంటుంది. నాలుగు గోపురాల వద్ద కౌంటర్లను ఏర్పాటు చేస్తే భక్తులకు అనుకూలంగా ఉంటుంది. రాత్రికి రాత్రి నిర్ణయాలు కాకుండా భక్తులు ఏ ద్వారం నుంచి రావాలి ఎటువైపు వెళ్ళాలి అనే నిర్ణయాలు ముందుగానే ప్రకటించాలి. విధి నిర్వహణకు వచ్చే పోలీసు అధికారులు, సిబ్బందికి భక్తులతో ఏ విధంగా మెలగాలో సూచించాలి. ఉత్సవాల ప్రారంభానికి ముందే అన్ని పనులను పూర్తి చేయాలి. కొన్ని పనులు ఉత్సవాలు అయిపోయినా జరుగుతూనే ఉంటాయి. సమీక్ష సమావేశాలు, సమన్వయం సమావేశాలు మొక్కుబడిగా కాకుండా వాస్తవ పరిస్థితులపై జరిపి గతంలో జరిగిన లోపాలపై చర్చించి వాటికి పరిష్కారం చూపాలి. విఐపిల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి ముందుగా వారిని ఒక ప్రాంతంలో కూర్చోబెట్టి పంపే ఏర్పాట్లు చేయాలి. ప్రముఖుల కోసం అధికారులు ఎదురు చూసే విధానం ఉండకూడదు. వృద్ధులు, దివ్యాంగులు, చిన్న పిల్లల తల్లులకు ప్రత్యేక సౌకర్యం కల్పిస్తే అందరూ హర్షిస్తారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం దేవస్థానం కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరగనుంది. అధికారులు ఈ అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని భక్తుల కోరుతున్నారు...

# వన్నె కుల క్షత్రియులకు ముక్కంటి సేవా భాగ్యం లభించేనా ?

శ్రీకాళహస్తి జనవరి 21 మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి సేవా చేసే భాగ్యం బీసీ వర్గానికి చెందిన వన్నె కుల క్షత్రియులకు అవకాశం లభించేనా అనేది శ్రీకాళహస్తి పట్టణంలో చర్చినసమైంది శ్రీ కాళహస్తి నియోజకవర్గం లో సుమారు 60 వేల పై చిలుకలు ఓటు శాతం కలిగిన వన్నె కులక్షత్రియులు మొదటినుంచి ఎన్టీ రామారావు1982 లో పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీకి వెన్నుముక వలె పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించేవారు అత్యధిక జనసాంద్రత కలిగిన వన్నె కులక్షత్రియులను గుర్తించి నియోజవర్గం సభ్యులుగా మునిరామయ్యకు టికెట్ ఇచ్చి శాసనసభ్యులుగా అవకాశం మరియు తిరుపతి తుడా చైర్మన్ కల్పించారు అయితే నాటి నుంచి నేటి వరకు నాటి నుంచి నేటి వరకు వన్నె కుల క్షత్రియులకు రాజకీయ అవకాశాలు చాలా తక్కువగా చెప్పవచ్చు తరువాత 2014 మున్సిపల్ ఎలక్షన్లో వన్ని కుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన పేట రాధారెడ్డిని అప్పటి స్వర్గీయ మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి నియమించే అవకాశం కల్పించారు మొదటినుంచి శ్రీకాళహస్తి నియోజకవర్గం లో నాలుగు మండలాల్లో ఉండే వన్నె కుల క్షత్రియులు టిడిపికి వెన్నుంటే ఉన్నారు 2024 సార్వత్రిక ఎన్నికలలో కూడా అత్యధికంగా టిడిపి పార్టీకి ఓట్లు వేసి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందటంలో కూడా కీలక పాత్ర పోషించాలని చెప్పవచ్చును నామినేట్ పదవులలో శాసనసభ్యులు తర్వాత శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ పదవికి అంత విలువ ఉంటుంది ఈ పదవికి వన్నె కుల క్షత్రియులను ఎంపిక చేస్తారా లేదా అనేది వేచి చూడాల్సిందే వన్నె కుల క్షత్రియులు కీలకంగా ఉన్న ఇద్దరు





నాయకులు ఒకరు రెడ్డి వారి గురువారెడ్డి 30 సంవత్సరాల గా పార్టీకి నమ్మిన బంటు వలె పార్టీ విధేయుడై పార్టీ ఏ పదవి ఇచ్చిన దాని చిత్తశుద్ధితో నిర్వహించి తన చైర్మన్ పదవిపై అదినాయకత్వంపై భారం వేసి ఆశతో ఎదురుచూస్తున్నారు ప్రస్తుతం ఆయన తంబళ్లపల్లి నియోజకవర్గం సమన్వదికర్తగా రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు మరొకరు మాజీ ఎమ్మెల్యే సత్రవాడ మునరామయ్య కుమారుడు సత్రవాడ ప్రవీణ్ ఈయనకు మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు మద్దతు పరిపూర్ణంగా ఉంది పలుమార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మంత్రి లోకేష్ ను కలిసి ఈసారి శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ అవకాశం సత్రవాడ ప్రవీణ్ కు కల్పించాలని కోరిన సందర్భాలు ఉన్నాయి కానీ శ్రీకాళహస్తి సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాత్రం తన ప్రధాన అనుచరుడు శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు నే నియమిస్తారనే ప్రచారం కూడా జోరుగా పట్టణంలో వినిపిస్తున్నాయి ఇప్పటికే జిల్లాలో అత్యంత ప్రతిసాత్మకమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్.కె నాయుడును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది సత్య ప్రమాణాలకు నిలయమైన శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయక ఆలయం చైర్మన్ పదవిని కూడా ఓసీలకే ఇచ్చేట్టుగా జోరుగా వార్తలు వస్తున్నాయి అయితే జిల్లాలో ఉన్న మరో ప్రముఖ ఆలయం శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయం ఈ ఆలయ చైర్మన్ పదవినికూడా ఓసీలకే కట్ట పెడతారా లేదా పార్టీకి వెన్నుముకవలె నిలిచిన బీసీ వర్గానికి చెందిన వన్నె కుల క్షత్రియులకు ఇస్తారా అనేది వేచి చూడాల్సిందే ?

# బిజెపి తిరుపతి జిల్లా నూతన అధ్యక్షులుగా సామంచి శ్రీనివాస్

### పార్టీ విస్తరణ నా లక్ష్యం ప్రతీ కార్యకర్తను కలుపుకుపోతాను

### బిజెపి తిరుపతి జిల్లా నూతన అధ్యక్షులు సామంచి శ్రీనివాస్




తిరుపతి,జనవరి 21,మనం న్యూస్:కూటమి అధికారంలోకి రావడానికి ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త కృషి పట్టుదల విలువైనది బిజెపి తిరుపతి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సామంచి శ్రీనివాస్ అన్నారు. అభివృద్ధి నినాదంతో పనిచేస్తున్న ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిధులు వెచ్చిస్తున్న బిజెపి అదే స్థాయిలో పార్టీని కూడా పెంచుకోవడానికి అందరూ కలిసి పని చేద్దామని అన్నారు. నిష్టా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలను పార్టీ ఎప్పటికీ మరిచిపోదని అన్నారు.

తిరుపతి లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఉదయం తిరుపతి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుని ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరిగాయి.జిల్లా ఎన్నికల అధికారిగా విచ్చేసిన సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సామంచి శ్రీనివాస్ అధ్యక్షుడుగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

కార్యక్రమానికి పరిశీలకులుగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మట్టా ప్రసాద్ మాట్లాడుతూ సామంచి శ్రీనివాస్ నాయకత్వంలో పార్టీ విస్తరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా నూతన బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన సామంచి శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు. సామంచి శ్రీనివాస్ సీనియర్ న్యాయవాది, వినాయక నిమజ్జనం కమిటీ స్థాపించి కన్వీనర్గా పనిచేస్తున్నాడు . ఆయన మంచి ఆలోచన కలిగిన నాయకుడు మరియు పార్టీ కార్యకర్తలను ప్రజలనుద్దేశించి ప్రసంగించడంలో ఎంతో నైపుణ్యం కలిగినవారని తిరుపతి జిల్లాలో బీజేపీ విస్తరించి, అభివృద్ధి చెందుతుందని ఆయన నాయకత్వంలో నాకు పూర్తి నమ్మకం ఉందని తిరుమల శెట్టి రవి తెలిపారు.

సామంచి శ్రీనివాస్ కి ఏడు కొండల దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని పార్టీ బలోపేతం అవుతుందని తిరుమలశెట్టి రవి శంకర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్,డా.చంద్రప్ప, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, కంద్రిగ ఉమా, ఎస్ఎస్ఆర్ నాయుడు, రాటకొండ విశ్వనాథ్, సుబ్రమణ్యయం యాదవ్, పొనగంటి భాస్కర్, అజయకుమార్, వర ప్రసాద్, పెనుబాల చంద్ర శేఖర్, బి డి బాలాజి, వెంకటముని, డా. శ్రీ హరి రావు, తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణతోనే సామాజిక న్యాయం

### రాజీవ్ రంజన్ మిశ్రా ను కలిసిన శ్రీకాళహస్తి ఎంఆర్పిఎస్ నాయకులు

శ్రీకాళహస్తి జనవరి 21 మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ను ఈర్ల రాజా గారి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షులు పాలూరి వెంకముని మరియు జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యవర్గం ఆధ్వర్యంలో చిత్తూర్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాలూరి వెంకట ముని మాట్లాడుతూ రాష్ట్రం యూనిట్ గా ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించి సామాజిక న్యాయం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ చేసి విద్య ఉపాధి ఉద్యోగ అవకాశాల్లో ఎస్సీ లోనే 59 ఉపకలాలకు సమన్యాయం చేయాలని కమిషన్ కోరారు. రిజర్వేషన్లు అధిక సంఖ్యలో మాల లే లబ్ది పొందుతున్నారని, మాదిగలు చేస్తున్న కుల వృత్తుల వల్ల సమాజంలో అంటరానితనానికి గురవుతున్నామని, ఎస్సీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన వర్గీకరించాలన్నారు. బీసీలు మాదిరిగా ఎస్సీలను ఏబిసిడిలుగా విభజించాలన్నారు. తరతరాలు మాదిగలు మాత్రమే వెనకబడి ఉన్నామని తెలియజేశారు.రాజీవ్ రంజన్ మిశ్రా ను కలిసి సందర్భంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు,



విశ్వనాథ్ నరేంద్రబాబులను పాలూరు వెంకట ముని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం తరపున మాదిగలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలుపు తీయు పనిముట్లపై రైతులకు అవగాహన కార్యక్రమం

శాంతిపురం మండలం జనవరి 21మనం న్యూస్మండల పరిధిలోని దండికుప్పం గ్రామం నందు జిల్లా వ్యవసాయ అధికారి జె.మురళీకృష్ణ,మండల వ్యవసాయ అధికారి జి.అప్పోజి ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కలుపు నివారణ-కలుపు తీయు పనిముట్ల పై రైతులకు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దండికుప్పం రైతు సోదరులు ముఖ్యమంత్రికి నారా చంద్రబాబు నాయుడు కు సమర్పించిన అర్జీ పై వెంటనే కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా,మండల వ్యవసాయ శాఖ స్పందిస్తూ రైతులకు శిక్షణ ఏర్పాటు చేసి అవగాహన కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.రైతులు పండించిన పంటలలో కలుపు నివారణకు ఖర్చు ఎక్కువగా ఉండడం వలన అదేవిధంగా వ్యవసాయ కూలీల బెడద ఎక్కువగా ఉన్నందున యంత్ర సహాయంతో కలుపు నివారణ సులభతరమని రైతులకు తెలిపారు.డిఎటిటిసి వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సంధ్య మాట్లాడుతూ కలుపు ప్రధానంగా నీటికి,ఎండకు,నేలకు మరియు పోషకాలకు ప్రధాన పంటలతో పోటీపడి 40 శాతం నష్టపరుస్తుందన్నారు.పనిముట్లు కలుపు తీసే విధానాలు యంత్ర పరికరాల వివరాలు వినియోగించే విధానాలు కలుపు యాజమాన్యం, వివిధ పంటలలో భౌతిక జీవ నియంత్రణ





రసాయనిక యాంత్రిక విధానాల ద్వారా సమర్థవంతంగా నివారించవచ్చని తెలియజేస్తూ రైతులకు శిక్షణ ఇచ్చారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జె.మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రైతుల సమస్యలను సకాలంలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.కలుపు నియంత్రణ ప్రాధాన్యత మట్టి పరీక్షల ఆవశ్యకత వివిధ పథకాలు ఎన్ పి ఎస్ ఎస్-యాప్ వివరాలు,యంత్ర పనిముట్ల పనితీరు సామర్థ్యం రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు మరిన్ని అవగాహన కార్యక్రమాలు,వ్యవసాయ సాంకేతిక విధానాలను అమలు పరస్తామని తెలిపారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శించారు.బి. ఎం.సురేష్ ఆగ్రోస్ మరియు శివ హెూండా ఏజెన్సీస్ శాంతిపురం వారు వివిధ రకాల కలుపు తీసే యంత్రాలు పవర్ వీడర్ (డీజిల్,పెట్రోల్ ),బ్రష్ కట్టర్,చాప్ కట్టర్, స్ప్రేయర్,యంత్ర పరికరాలు ప్రదర్శన చేశారు.అనంతరం యంత్రాలు పనిచేసే విధానాన్ని రైతులకు డెమాన్ స్ట్రేషన్ చేసి చూపించి శిక్షణ కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ సావిత్రి, కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు అనసూయ,మండల రైతు అధ్యక్షుడు యుగేందర్ రెడ్డి,యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు మునిరెడ్డి,గజేంద్ర రెడ్డి,మండల ఉద్యమ శాఖ అధికారి,జడ్ బి ఎన్ ఎఫ్ సిబ్బంది,షఫీ,రైతు సేవా కేంద్రాల సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# పశుగ్రాస అవసరాలను తీర్చడానికే బహు వార్షిక పశుగ్రాస క్షేత్రాలు

**పశువైద్య శిబిరంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ పరమశివం**





వరదయ్యపాలెం, జనవరి 21, మనం న్యూస్: పశుగ్రాస అవసరాలను తీర్చడానికె ప్రభుత్వం బహు వార్షిక పశుగ్రాస క్షేత్రాలను ప్రోత్సహిస్తున్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్,మాజీ మండల అధ్యక్షులు పరమశివం( భాష) చెప్పారు. మంగళవారం మండల పరిధిలోని కొత్తమారికుప్పం పంచాయతీ నీలితొట్టికండ్రిగ గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు.

ముఖ్యఅతిథిగా టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ అమావాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా పరమశివం మాట్లాడుతూ పశుగ్రాసంలో పాడిరైతులు స్వయం సమృద్ధి సాధించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.ఇందులో భాగంగానే ఉపాధి హామీ పథకం అనుసంధానంతో నూరు శాతం రాయితీపై పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేసే సదుపాయం ఉందన్నారు.ఈ నేపథ్యంలో వ్యక్తిగతంగా 10 నుంచి 50 సెంటు వరకు పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు.

అలాగే దారిద్ర రేఖకు దిగువనున్న పశు పోషకలకు 90 శాతం రాయితీపై గోకులం నిర్మాణాలకు అవసరమైన నిధులు ఉపాధి హామీ పథకంలో మంజూరు అయిందన్నారు.ఇప్పటికే మండలంలో పశువుల షెడ్లు 80 శాతం పూర్తయినట్టు ఆయన పేర్కొన్నారు.ఇదే గాక పశువులు ప్రమాద సాత్తు మరణిస్తే పాడి రైతుల నష్టపోకుండా పశువుల బీమా పథకం అమలు జరుగుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దీంతో పాటు ఆరు నెలలు వయసుపై బడిన గొర్రెలు,మేకలు మరణిస్తే పశువుల బీమా పథకంలో 6000 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు.ఇంటి వద్దనే పశు వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో సంచార పశు ఆరోగ్య సేవ వాహనాలు అందుబాటులోకి ప్రభుత్వం తెచ్చింది అన్నారు.అందువల్ల మండలంలో కొనసాగుతున్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.తదనంతరం టిడిపి నేతల సమక్షంలో ఇరుగుళం వెటర్నరీ డాక్టర్ దయాకర్ పశు వైద్య శిబిరానికి సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు . అనంతరం వెటర్నరీ డాక్టర్ దయాకర్ పర్యవేక్షణలో సిబ్బంది పలు పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సుందరం, జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ కుసుమ,సైదుల్ల,రైతులు చంద్రశేఖర్,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# అనర్హుల పింఛన్ల లబ్ధిదారులను గుర్తించడానికే ప్రత్యేక పరిశీలన.







**ఆర్ సి పురం లో డిజేబుల్ పింఛన్ల పరిశీలన ప్రారంభం.**

రామచంద్రాపురం: ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లు (డిజైనబుల్ ) పొందుతున్న లబ్ధిదారులలో అనర్హులను గుర్తించడానికే ప్రభుత్వం ప్రత్యేక వైద్య బృందం చే క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నదని ఎంపీడీవో ఇందిర తెలిపారు. మంగళవారం మండలంలోని సి రామాపురం, కమ్మ కండ్రిగ, నడవలూరు పంచాయతీలలో డాక్టర్ జావీద్, డాక్టర్ పి రవి బాబు, డాక్టర్ సిహెచ్ సునీల్ బాబు లతో కూడిన ప్రత్యేక వైద్య బృందం చే డిజేబుల్ పింఛన్ల పరిశీలన కార్యక్రమం ప్రారంభమైంది.. దీర్ఘకాలిక వ్యాధితో, మంచానికే పరిమితమైన ( బెడ్ రెస్టెడ్ ) వ్యక్తులకు ప్రభుత్వం రూ.15000 రూపాయల డిజైనబుల్ పింఛన్లను మంజూరు చేసింది. డిజేబుల్ పింఛన్లు పొందుతున్న లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితి, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను వైద్య బృందం పరిశీలించి నివేదికను ఆన్లైన్లో ప్రభుత్వానికి పంపారు. లబ్ధిదారులు వాస్తవంగా వ్యాధితో మంచానికే పరిమితమై ఉన్నారా..... లేదా..... అనే విషయాన్ని వైద్య బృందం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనంతరం ప్రత్యేక యాప్ లో లబ్ధిదారుని ఐ రిష్, వేలిముద్రలు, ఫోటోలు తీసి అప్లోడ్ చేస్తున్నారు. ఈ పింఛన్ల వెరిఫికేషన్ బుధవారం కూడా కొనసాగుతుందని వైద్యం బృందం తెలిపింది. మండలంలో డిజేబుల్ పెన్షన్ పొందుతున్న 45 మంది లబ్ధిదారులు ఉన్నారని, అందులో 19 మంది లబ్ధిదారులను ఇంటింటికి వెళ్లి పరిశీలించామని డాక్టర్ జావీద్ తెలిపారు. చివరగా 27వ తారీఖున రామచంద్రాపురం మండలంలో పింఛన్ల పరిశీలన కార్యక్రమాన్ని ముగిస్తామని వైద్య బృందం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈవోపీఆర్డి చంద్రశేఖర్ రెడ్డి. డిఆర్డిఏ లైజనింగ్ ఆఫీసర్ గురుమూర్తి, దుర్గేశ్వర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటి సోదరులకు వరాల జల్లు

**శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



శ్రీకాళహస్తి జనవరి 21 మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం లోని ఈదులగుంట ముస్లిం ఈద్గా వద్దకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విచ్చేసి ఈద్గా స్థలం పరిశీలించారు ముస్లిం మత పెద్దలకోరిక మేరకు ఎమ్మెల్యే గారు ఈద్గా వద్దకు విచ్చేసి శ్రీకాళహస్తి ముస్లిం సోదరులకు ఎటువంటి సౌకర్యాలు ఇక్కడ ఏర్పాటు చేయాలి అని అడిగి మరి పరిశీలించారుముస్లిం సోదరులుకు గత ప్రభుత్వంలో ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదని షాదీ మహల్ లో శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి వచ్చిందని తెలియ చేశారు షాది మహల్ మరమ్మత్తులు ఈద్గా శుభ్రత కొరకు "వుజూ ఖానా" మరిన్ని ఏర్పాట్ల చేయవలసిందిగా ఎమ్మెల్యే ని కోరినారు

ఎమ్మెల్యే ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ముస్లింల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేశారు ఇటీవల మసీదులో ఉండే మౌజన్ ఇమామ్ జీతభత్యాలు ఏర్పాటు చేశారని తెలిపారు ప్రభుత్వ ఆదేశాల మేరకు షాదీ మహల్లో మరమ్మత్తుల కొరకు రాష్ట్రంలో నిధులు కేటాయించడం జరిగింది

అలాగే శ్రీకాళహస్తి ముస్లిం సోదరులకు అన్ని విధాల అభివృద్ధి చేయుటకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ముస్లింలకు హామీ ఇవ్వడం జరిగింది

పంచాయతీ రాజ్ అధికారులకు మున్సిపల్ అధికారులకు వెంటనే స్పందించి ఇంజనీర్ అధికారులతో చర్చించి మైనారిటీ సోదరులకు ఎటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని దాని మీద 2 రోజులలో ఎస్టిమేట్స్ రెడీ చేయమని చెప్పారు

మా నాన్నగారు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఎలా ముస్లిం సోదరులకు సహాయ సహకారాలు అందించారో నేను అదే విధంగా మా మైనారిటీ అక్క చెల్లెమ్మలకు నా మైనారిటీ సోదరులకు అందరికీ సహాయ సహకారాలు అందిస్తాను అనీ తెలియజేసారు ఈ స్థలాన్ని భద్రపరుచుకుని రాబోయే రోజుల్లో జనాభా పెరుగుదల దుస్సా కాంపౌండ్ వాల్సు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది

ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే చెప్పిందానికి ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మాట్లాడుతు గత ప్రభుత్వ వైసిపి ఎమ్మెల్యే ముస్లిం మైనారిటీ నాయకులకు గెలిచిన వెంటనే షాదీ మహల్ కట్టిస్తాం ఏసీలు పెట్టిస్తాం అని పనికిమాలిన మాటలు చెబుతూ ఐదు సంవత్సరాలు కాలం గడిపేశారు కానీ ఈ ప్రభుత్వం లో బొజ్జల సుధీర్ రెడ్డి ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీ మేరకు గెలిచిన ఆరు నెలల్లోనే ఈద్గాకు రావడం 50 నుంచి 60 లక్షల వరకు ఖర్చు చేసి మేం అడిగిన వన్నీ చేస్తున్నారు మాకు చాలా ఆనందంగా ఉంది తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు మైనారిటీలకు అండగా ఉంటుందని ఇదే ఉదాహరణ అని ముస్లిం మత పెద్దలు తెలియజేశారుఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు,మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు,రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ,పెద్ద మసీద్ ముత్తు వల్లి%ఎం% అక్రమ్,కాజి,మున్నా,పట్టణ మైనార్టీఅధ్యక్షులు షఫీ,ఉమేష్ రావు మోర్,ఖాదర్ బాషా,జిలాని భాష,మస్తాన్, బషీర్,ఖలీల్ భాష,అస్మత్, కరీం,%ఎం% మస్తాన్,మీర్జా,ఖాదర్ వల్లి,మీర్జా,

ముజీబ్,సాజిద్,మహబూబ్ భాష,ఆరిఫ్, జహంగీర్ భాష,చాన్ భాష,నయీమ్,అల్లా బకాష్, గదిపకుల గోపీనాథ్, నేమల్లూరు బుజ్జీ,కిట్టు,లోకేష్,సుధాకర్,తదితర ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి కృషితో ఉక్కుకు ఆర్థిక భరోసా

**ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మరియు ప్రభుత్వ విప్ , ఎమ్మెల్సీ**



కుప్పం జనవరి 21 మనం న్యూస్: కుప్ప మున్సిపాలిటీకి సంబంధించి దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి కృషితో విశాఖ ఉక్కు పరిశ్రమకుఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్రరాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారం. వేలాది మంది తెలుగోళ్ళు కలిసి విరోచితపోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్నివిధాలా సహకారం అందిస్తుందినాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండి, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడతానని సీఎంగా జగన్ రెడ్డి ఢిల్లీవెళ్ళేవాడు. నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తీనాకువెళ్ళివస్తున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు హస్తీన పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్తునే ఉంది. నేడుఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీనిఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసింది.విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగాపరిరక్షించాలని చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లోకూరుకుపోయింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేకదృష్టి సారించింది. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లఅవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రికుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకేఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పులచెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించింది.లి నేడు స్టీల్ ప్లాంట్ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు గారి కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్నికేంద్ర ప్రకటించడం అభినందనీయం. 1994లో నష్టాల పేరుతో బీఐఎస్ఆర్ ప్రమాదం ఏర్పడితే.. దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిపునర్వ్యవస్థీకరణ జరపకుండా.. ప్లాంట్లను అమ్మడానికి ప్రయత్నించింది. అందుకు ఎర్రన్నాయుడు గారి నేతృత్వంలో టీడీపీఎంపీలు పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది.1998లో నాటి ప్రధాని వాజ్పేయ్ గారితో మాట్లాడి రూ.1,650 కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించారు. కేంద్రప్రభుత్వమిచ్చిన రుణాన్ని ఈక్విటీగా మార్చాలని, రుణంపై వడ్డీని మాఫీ చేసి బీఐఎస్ఆర్కు వెళ్ళకుండా తప్పించాలని టీడీపీ ఎంపీలు కోరడంతో నాటి ఉక్కు శాఖ మంత్రి నవీన్ పట్నాయక్ రూ.1,333 కోట్ల రుణాన్ని ఈక్విటీగా మార్చడంతో పాటువిశాఖ స్టీల్ ప్లాంట్ సమగ్రాభివృద్ధి కోసం కన్సల్టెంట్ను కూడా ఏర్పాటు చేశారు. ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని 2002లోఅప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగింది.అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది... నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ను గట్టెక్కించింది చంద్రబాబుగారే.తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మరియు పి ఎస్ ముని రత్నం మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు

## పెద్ద ఎల్లకుంట్లలో ఉచిత వైద్య శిబిరం.



చౌడేపల్లి జనవరి 21 మనం న్యూస్: ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ తరపున మండలంలోని పంచాయితీ కేంద్రం పెద్ద ఎల్లకుంట్లలో మంగళవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పశువులకు గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను అందించారు అదేవిధంగా పశువులు లేక దూడల్లో నటల నివారణకు మందును స్థాపించారు వాటిలో గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చూడి నిర్ధారణ పరీక్షలు జరిపి ఉచితంగా మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి పవన్ కుమార్ మహమ్మద్ అలీ గోవర్ధన్ నందకుమార్ రెడ్డి ప్రసాద్ పార్టీ రేతులు పాల్గొన్నారు

## పట్టపగలే తాగుబోతుల వీరంగం

శ్రీకాళహస్తి జనవరి 21 మనం న్యూస్ భేరి వారి మండపం నందు గల వైన్ షాపు ముందర నడిరోడ్డు పైన తాగుబోతు వీరంగం. సృష్టించాడు మత్తుగా చిత్తుగా మద్యం సేవించి అటు పోయి వచ్చే వాహనాలను ఆపుతూ వీరంగం సృష్టించాడు బస్సు కింద పడుకొని హల్చల్ చేశాడు స్థానిక ప్రజలు, కండక్టరు, కానిస్టేబుల్ సైతం వారించిన, బస్సు టైర్ల కింద పడుకోవడానికి ప్రయత్నించాడు దీంతో కానిస్టేబుల్ అతని మందలించి సైడ్ గా లాగి వదిలారు పట్టపగలే ఈ విధంగా మద్యం సేవించి రోడ్లో వీరంగం సృష్టించడంతో పట్టణంలోని ప్రజలు భయాందోళనలకు గురయ్యారు

## బోడబండ్ల లో పంట పొలాలపై గజరాజులు ధ్వంసం

**దాదాపు 20 లక్షల ఆస్తి పంట నష్టం .. లబోదిమన రైతన్నలు**




బంగారు పాల్యంజనవరి 21 మనం న్యూస్. బంగారు పాల్యం మండలంలోని బోడబండ్ల. ఎద్దుల వారి పల్లి . అటవీ ప్రాంతమైన సోమవారం రాత్రి పంట పొలాలపై గజరాజులు పంట పొలాలపై ధ్వంసం చేసినట్లు గ్రామస్తులు మునీంద్ర. మామిడి. టెంకాయ చెట్లు. మురళి. మామిడి. టెంకాయ చెట్లు. వెంకటేశ్వర టెంకాయ చెట్లు. మామిడి. రవి. వరి. టెంకాయ చెట్లు. శాంత. మామిడి చెట్లు.. రఘు. మామిడి. టెంకాయ చెట్లు. కోదండ మందడి. మామిడి. టెంక చెట్లు. సుబ్రమణ్యం. మామిడి.. అరటి. టెంకాయ చెట్లు. హరి.టెంకాయ చెట్లు. మామిడి. గజరాజులు గుంపు దాదాపు 7. గజరాజులు 1. గంట ప్రాంతంలో పంట పొలాలను నాశనం చేసి ధ్వంసం చేసినట్లు బోడబండ రైతులు తెలిపారు. బోరు ముని ఏడుస్తూ. తాసిల్దార్.బాబు రాజేంద్రప్రసాద్ కు. వీఆర్వోకు వినతి పత్రాన్ని అందజేశారు. రోజురోజుకు గ్రామములో గజరాజులు పంట పొలాలపై నాశనం చేస్తున్నాయని ఫారెస్ట్ అధికారులకు ఎన్నిసార్లు మరో పెట్టుకున్న రైతుల గురించి ఫారెస్ట్ అధికారులు పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని రైతన్నలు తాసిల్దార్ కు తెలిపారు. ఇంకనైనా గజరాజులు పంట పొలాలను నాశనం చేసిన రైతులను ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని రైతన్నలు తెలిపారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న స్కూటర్ : వ్యక్తి మృతి



పుంగనూరు జనవరి 21 మనం న్యూస్ : విద్యుత్ స్తంభాన్ని ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం పుంగనూరులో చోటుచేసుకుంది రాజంపేట మండలం సొన్నేపల్లి కి చెందిన శ్రీనివాసులు 30 స్థానికంగా బొంతల వ్యాపారం చేసుకుని జీవించేవాడు ఈ క్రమంలో తన వ్యాపారాన్ని ముగించుకొని ఇంటికి తిరుగు ముఖం పెట్టాడు టూ వీలర్ పై వెళుతూ ఉండగా పట్టణంలోని రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలో స్కూటర్ అదుపుతప్పి ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నది ఈ ప్రమాదంలో శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందాడు స్థానిక పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## మునెమ్మ మృతదేహానికి నివాళులర్పించిన జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్, జిల్లా తెలుగుదేశం



## పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్....

ఎస్ ఆర్ పురం జనవరి 21 (మనం న్యూస్ ) ఎస్ఆర్ పురం మండలం ఆరిమాని గంగమ్మ తల్లి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పైనేని ధనుంజయ నాయుడు, పైనేని మురళి పెద్దమ్మ పైనేని మునెమ్మ అనారోగ్యంతో మృతి చెందారు ఈ సమాచారం అందుకున్న జీడీ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ మరియు టిడిపి జిల్లా పార్లమెంటు అధ్యక్షులు సి ఆర్ రాజన్ రాష్ట్ర మాల కార్పొరేషన్ సభ్యులు జీడి నెల్లూరు జనసేన ఇంచార్జ్ పొన్న యుగంధర్ ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు జయశంకర్ నాయుడు , నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్య, మండలం మీడియా కోఆర్డినేటర్ మాజీ సర్పంచ్ కుప్పయ్య , బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



## సెల్ఫోన్ దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు

శ్రీకాళహస్తి జనవరి 21 మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద సెల్ఫోన్ దొంగతనాలు చేస్తున్న ముగ్గురు నేరస్తులను శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీసులు పట్టుకున్నారు. శ్రీకాళహస్తి డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పి నరసింహమూర్తి మాట్లాడుతూ కర్నూలు అనంతపురం జిల్లాకు చెందిన వెంకట శివ, సాయి శివ, మురళి అనే ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 50 సెల్ ఫోన్లను ఒక స్విఫ్ట్ కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సుమారు వీటి విలువ 15 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిఐ వన్ టౌన్ సీఐ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నరశింగాపురం రైతు సహకార సేవా సంఘం చైర్మన్ గా. రాజులుగారి వినోద్ కుమార్ రెడ్డి.



చంద్రగిరి, జనవరి 21 మనం న్యూస్ : నరశింగాపురం రైతు సహకార సంఘం చైర్మన్ గా రాజుల గారి వినోద్ కుమార్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి, రైతుల అభివృద్ధికి తగు నాయం చేస్తానని తెలిపారు. ఈ క్రమంలో నాకు పదవి ఇచ్చిన స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని, పులివర్తిసుధా రెడ్డి, పులివర్తి వినీల్ , అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, చంద్రగిరి మండల నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్ బాషా, రమేష్ రెడ్డి, సక్కూరి ధనంజయ రెడ్డి, ప్రవీణ్ రాయల్, నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## సారునెట్వర్క్ పనిచేయలేదు సారు



కుప్పం జనవరి 21 మనం న్యూస్: కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ అడవి ములకలపల్లి( బాబునగర్ )వద్ద ఏర్పాటు చేసిన బి ఎస్ ఎన్ ఎల్ నెట్వర్క్ టవర్ ప్రారంభం చేశామని అందరికీ సింకార్డులు ఇచ్చి. వారం పూర్తి కాక ముందే నెట్వర్క్ పని చేయక చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం ఇప్పటికైనా సంభందించిన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారుద

## వల్లెమ్మ మృతదేహానికి నివాళులర్పించిన క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి



(వెదురు కుప్పం మనం న్యూస్ జనవరి 21) వెదురుకుప్పం మండలం సి ఆర్ కండ్రిగ దళితవాడ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మరకాలకుప్పం వల్లెమ్మ మృతదేహానికి నివాళులర్పించి 6500 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన మాజీ మండల అధ్యక్షులు, ఎక్స్ ఎంపీటీసీ, వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, ఎమ్మెల్యే థామస్ గారి వ్యక్తిగత కార్యదర్శి అనిల్ మరియు టిడిపి నాయకులు హనుమంత్ రెడ్డి, చిన్నబ్బ,చంద్రశేఖర్, గాంధీ, మురగయ్య, మోహన్ మురళి ఆ కుటుంబాన్ని నేనున్నానని భరోసా ఇవ్వడం జరిగింది.